తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
19-05-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 270 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
JB
జయభేరి

నేడు 'చిప్ప చేత పట్టుకుని అడుక్కునే స్థితికి చేరింది

- దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు కన్నెత్తి చూడవు
- పాకిస్థాన్ 70 ఏళ్లుగా ఇండియాను కష్టపెడుతూ వచ్చింది

ప్రధాని నరేంద్ర మోడీ హర్యానాలోని అంబాలలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు మన దేశాన్ని ఛాలెంజ్ చేయలేవని అన్నారు. 70 ఏళ్లుగా మన దేశాన్ని శత్రు దేశం బాంబులతో చికాకు పరుస్తూ వచ్చిందన్నారు. "పాకిస్థాన్ 70 ఏళ్లుగా ఇండియాను కష్టపెడుతూ వచ్చింది. కానీ నేడు 'చిప్ప చేత పట్టుకుని అడుక్కునే స్థితికి చేరింది'.

✍ జయభేరి, అంబాల(హర్యానా) మే 18:

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీలు కోరుతోంది'' అన్నారు.''దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు వణికిపోతాయి'' అని కూడా ఆయన అన్నారు. ''దేశంలో లోక్ సభ ఎన్నికలకు ఇంకా కేవలం రెండు వారాల సమయమే ఉంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగనున్నది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది. జూన్ 4కు ఇంకా కేవలం 17 రోజులే ఉన్నాయి. కాంగ్రెస్ దాని ఇండీ అలయెన్స్ పార్టీలు పూర్తిగా దెబ్బతిన్నాయి'' అన్నారు.నరనరాల్లో దేశ భక్తి ఉన్న రాష్ట్రం హర్యానా అని ఆయన తన ప్రసంగంలో కీర్తించారు. హర్యానా ఏమంటుందంటే 'ఫిర్ ఏక్ బార్' అని మోడీ అనగానే... 'మోడీ సర్కార్' అంటూ ప్రజలు రెస్పాండ్ అయ్యారు. కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతిమయం, మోసాలతో కూడుకున్నదేనని మోడీ ఆరోపించారు. ''కాంగ్రెస్ మొదటి కుంభకోణమే సైనిక సాయుధ బలగాలకు సంబంధించింది. అధికారంలో కొనసాగడానికి కొత్త స్కాములతో ఆ పార్టీ తన ట్రాక్ రికార్డును కొనసాగించింది. బోఫోర్స్ స్కామ్, సబ్ మెరైన్ స్కామ్, హెలికాప్టర్ స్కామ్ వంటివి జరిగాయి. భారత దేశం బలహీనంగా ఉండడానికి కాంగ్రెస్ సాయుధ బలగాలను బలహీనంగా ఉంచింది. ఆయుధాల దిగుమతుల పేరిట డబ్బు సంపాదించుకుంది. జవానులకు ఏమి కావాలో కూడా వారు లెక్కలోకి తీసుకోలేదు'' అని మోడీ ఆరోపించారు.

ఈసీ అనుమతి లేక ఆగిన సమావేశం

2 లో

- ఎన్నికల సంఘాన్ని కలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- రోజంతా సచివాలయంలో మంత్రుల నిరీక్షణ
- రాత్రి వరకు ఈసీ స్పందించకపోవడంతో ఇంటికి
- సోమవారమూ ఎదురుచూసి.. తర్వాత చలో ఢిల్లీ
- రైతు సంక్షేమం, కీలకాంశాలపై చర్చించాలనుకున్నాం
- నిర్ణయాలు తీసుకుంటామని చెప్పలేదు: సీఎం

✍ జయభేరి, హైదరాబాద్, మే 18:

రాష్ట్రంలో సత్వరం పరిష్కరించాల్సిన సమస్యల గురించి చర్చించేందుకు మంత్రివర్గ సమావేశం నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాళేశ్వరం తదితర కీలక అంశాలపై చర్చించేందుకు ఈసీ అనుమతిస్తుందన్న నమ్మకంతో శనివారం మధ్యాహ్నం నుంచి సచివాలయంలో ఎదురు చూసిన రాష్ట్ర మంత్రులకు చివరకు నిరాశే ఎదురైంది. దాంతో మంత్రివర్గ సమావేశం నిర్వహించకుండానే రాత్రి 7 గంటలకు వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో సోమవారం వరకు ఎన్నికల సంఘం అనుమతి కోసం ఎదురు చూస్తామని, అప్పటికీ అనుమతి రాకపోతే మంత్రివర్గమే ఢిల్లీకి వెళ్లి ఈసీని కలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారమే వెళ్తారా? అన్న విషయం స్పష్టం చేయలేదు. తెలంగాణలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అనుమతి కోరామని రేవంత్ వెల్లడించారు. మధ్యాహ్నం నుంచి రాత్రి 7 గంటల వరకు

2 లో

అయోధ్య నిర్మాణం పూర్తిచేస్తాం..

- రామ మందిరం కూలుస్తామన్న మోదీ వ్యాఖ్యలు దారుణ అబద్ధాలు
- ఇండియా' కూటమి నేతల ఫైర్... బుల్డోజర్ సంస్కృతి బీజేపీదేనని ఎద్దేవా

2 లో

కాంగ్రెస్ హిందూ వ్యతిరేక పార్టీ కాదు

✍ జయభేరి, న్యూఢిల్లీ, మే 18:

కాంగ్రెస్ హిందూ వ్యతిరేక పార్టీ కానేకాదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ నోట వెలువడిన

భూమి వ్యవహారంలో గొడవ

- వివాదాస్పద స్థలంపైకి కోర్టు పత్రాలతో 16 మంది..
- షెడ్లు, సీసీ కెమెరాల తొలగింపు.. ప్రహరీలో కొంత ధ్వంసం
- ఇరువర్గాల తోపులాట.. చేయిచేసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి
- సుచిత్రలో ఉద్రిక్తత.. మాజీ మంత్రి మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిపై కేసు..
- కాంగ్రెస్ అండతోనే ఇదంతా: మల్లారెడ్డి
- ఆ భూమి మాదే: బాధితులు

2 లో

అంగన్వాడీ టీచర్ మర్డర్ | 2

సీరియల్ నటుడు చందు ఆత్మహత్య

✍ జయభేరి, రంగారెడ్డి:

రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో అల్కాపూర్ కాలనీలోసీరియల్ నటుడు చందు ఆత్మహత్య చేసుకున్నారు. చందు త్రినయినితో పాటు పలు సీరియల్స్ లో నటించాడు. చందుకు భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. తోటి నటి పవిత్ర ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆరేళ్లుగా చందుకు టీవీ నటి పవిత్ర జయరాంతో వివాహేతర సంబంధం వున్నట్లు సమాచారం. చందు 2015లో శిల్పను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం రాధమ్మ పెళ్లి, కార్తీక దీపం సీరియల్స్ లో చందు నటిస్తున్నాడు. పోలీసులు ఆత్మహత్య కు కారణాలు పై విచారణ చేస్తున్నారు.

BHARATI BUILDERS
India Pvt ltd

ప్రీ లాంచ్ ఆఫర్ల పేరుతో టోకరా

- 350 మంది నుంచి రూ.60 కోట్ల వరకు వసూలు

✍ జయభేరి, రాయదుర్గం :

కొంపల్లిలో ఖరీదైన ప్రాంతంలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ల ప్రీ లాంచ్ ఆఫర్ల పేరుతో 350 మంది నుంచి రూ.60 కోట్ల వరకు వసూలు చేసి మోసగించిన ముగ్గురు మోసగాళ్లను సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

డీసీపీ (ఈఓడబ్ల్యూ) కె.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన దుప్పటి నాగరాజు ఛైర్మన్‌గా, మల్పూరి శివరామకృష్ణ ఎండీగా, తోడాకుల నరసింహారావు అలియాస్ పొన్నారి సీఈఓగా భారతి బిల్డర్స్ పేరుతో స్థిరాస్తి సంస్థ ఏర్పాటు చేశారు. ఆ సంస్థ పేరిట మాదాపూర్‌లో కార్యాలయాన్ని ప్రారంభించారు. కొంపల్లిలో 6.23 ఎకరాలను కొని.. ఆ స్థలంలో భారతి లేక్ వ్యూ పేరుతో అపార్ట్‌మెంట్స్ నిర్మించాలని ప్రణాళిక వేశారు. భారీఎత్తున కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేయాలని పథకం పన్నారు. రూ.3200కే చదరపు అడుగు (ఎస్ఎఫ్‌టీ) లెక్కన ఫ్లాట్‌లు విక్రయిస్తున్నట్లు ఆకర్షణీయమైన బ్రోచర్‌లు ముద్రించి ప్రచారం చేశారు. ఇందుకు ఛైర్మన్, ఎండీలు.. సీఈఓగా పొన్నారిని నియమించుకున్నారు. అతడూ వివిధ ప్రాంతాల్లో తిరిగి కొనుగోలుదారులను పెట్టుబడిపెట్టేలా చేశాడు. కొంపల్లి, మాదాపూర్‌లోని కార్యాలయాల్లో కొనుగోలుదారులతో సమావేశాలు నిర్వహించి మరింత నమ్మించారు. వారి మాటలు విశ్వసించిన బీవీఎస్ ప్రసాదరావుతోపాటు మరో 350 మంది ప్రీలాంచ్ పథకం కింద రూ.5060కోట్ల వరకు చెల్లించారు. డబ్బులు వసూలు చేశాక ఎంతకీ భవనాలు నిర్మించకపోవడమేకాక ఫ్లాట్‌లు అందించడంలో విఫలమయ్యారు. వారు అభివృద్ధి చేయాలనుకున్న 6.23 ఎకరాల స్థలాన్ని రూ.100 కోట్లకు మరొకరికి విక్రయించారు. దీంతో బాధితులు ఈఓడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ జె.వెంకటేశ్వర్లు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు.

మొదటిపేజీ తరువాయి

ఈసీ అనుమతి లేక..

సచివాలయంలో వేచి చూసినా అనుమతి రాకపోవడంతో వెను దిరిగామని చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న తరుణంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని ఎక్కడా చెప్పలేదన్నారు. రైతు సంక్షేమం, రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంట ప్రణాళిక, నిధుల సమీకరణ, విభజన సమస్యలు, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వంటి అంశాలపై మంత్రివర్గంలో చర్చించాలనుకున్నామని వెల్లడించారు. ఎన్నికల సంఘం అనుమతించక పోవడంతో ముఖ్యమైన సమస్యలపై ఏం చేయాలనే విషయమై చర్చించే అవకాశం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని పోలింగ్ మర్నాడే సీఎం రేవంత్ నిర్ణయించారు. దేశవ్యాప్త లోక్‌సభ ఎన్నికలతో పాటు శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ సమావేశానికి అనుమతి కావాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి ఎలాంటి అనుమతీ రాకపోవడంతో అధికారికంగా మంత్రివర్గ సమావేశం నిర్వహించలేదు. ఈసీ నుంచి ఏ క్షణమైనా అనుమతి వస్తుందని మంత్రులందరూ శనివారం మధ్యాహ్నమే సచివాలయానికి వచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. రైతు రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన ఇతర పలు కీలకమైన విషయాలపై మంత్రివర్గంలో చర్చించాలని ఎజెండాను సిద్ధం చేశారు. ఎన్నికల సంఘం నుంచి స్పందన లేకపోవటంతో అత్యవసరమైన అంశాలపై చర్చించలేక పోయామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఉందని, వేడుకల నిర్వహణతో పాటు పెండింగ్‌లో ఉన్న పునర్విభజన అంశాలపై మంత్రివర్గంలో చర్చించాలని భావించామని సీఎం చెప్పారు. సమావేశం వాయిదా పడటంతో చర్చించలేక పోయామన్నారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే అప్పుడే మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సోమవారం కూడా అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి, కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామని ప్రకటించారు.

అయోధ్య నిర్మాణం పూర్తిచేస్తాం..

ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య రామమందిరాన్ని బుల్డోజర్‌తో నేలమట్టం చేస్తారన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కూటమి పార్టీల అగ్రనేతలు నిప్పులు చెరిగారు. అయోధ్య నిర్మాణాన్ని పూర్తి చేయడంతోపాటు దేశంలో మత స్వేచ్ఛను కాపాడతామని స్పష్టం చేశారు. తన అబద్ధాలతో మోదీ ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదో దశ ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం ఇండియా కూటమి అగ్రనేతలు కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, శివసేన(యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్‌లు ముంబైలో సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు.

ఖర్గే మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లకు ఎలాంటి భంగం వాటిల్లదని, అవి అలానే కొనసాగుతాయని తెలిపారు. ''మేం ఎవరి మీదా బుల్డోజర్ ప్రయోగించలేదు. బుల్డోజర్ సంస్కృతి బీజేపీదే. మోదీకి అబద్ధాలు చెప్పడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం అలవాటైపోయింది'' అని అన్నారు. ''ఆయన(మోదీ) ఎక్కడికి వెళ్లినా సమాజాన్ని విభజించేలా మాట్లాడుతున్నారు'' అని దుయ్యబట్టారు. ''నా 53 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రధానిని ఎప్పుడూ చూడలేదు. సమాజాన్ని విభజించడం మోదీకి అలవాటుగా మారింది. విపక్షాలను విచ్ఛిన్నం చేసేందుకు బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు'' అని ఖర్గే నిప్పులు చెరిగారు. మహారాష్ట్రలోని 48 పార్లమెంటు స్థానాలకు 46 స్థానాలను ఇండియా కూటమి కైవసం చేసుకుంటుందన్నారు. ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ.. బీజేపీ నకిలీ పార్టీ అని, ఆర్‌ఎస్ఎస్ నకిలీ సంఘ్ అని దుయ్యబట్టారు. బీజేపీకి జన్మనిచ్చిన సంస్థను ఆ పార్టీ ఎప్పుడో వదిలేసిందని విమర్శించారు. జూన్ 4 నుంచి దేశానికి మంచి రోజులు రాబోతున్నాయని చెప్పారు. ఇండియా కూటమి హిందువులకు వ్యతిరేకం కాదని తేల్చి చెప్పారు. బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తమతోనే ఉంటారని, ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతామని ఆమె ఇటీవలే చెప్పారని ఖర్గే వ్యాఖ్యానించారు. మమతను నమ్మలేమన్న అధిర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. అధిర్ ఎలాంటి నిర్ణయాలూ తీసుకునే స్థాయిలో లేరని వ్యాఖ్యానించారు. ''ఈ విషయంపై నిర్ణయం తీసుకునేది నేను, లేదా హైకమాండ్. మా నిర్ణయాలతో ఏకీభవించలేని వారు బయటకు పోవచ్చు'' అని అధిర్‌ను ఉద్దేశించి ఖర్గే అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో.. మావోయిస్టులదని వ్యాఖ్యానించిన ప్రధానిపై ఖర్గే మండిపడ్డారు. ''మీ(మోదీ) సలహాదారు ఎవరండీ? ఇది హాస్యాస్పదం. ప్రజలను ప్రతిసారీ మోసం చేయలేరు'' అని అన్నారు.

కాంగ్రెస్ హిందూ వ్యతిరే క పార్టీ కాదు

చిట్టచివరి పదాలు 'హే రామ్'.. కాంగ్రెస్ పార్టీ హిందుత్వ మూలాలకు నిదర్శనమని తేల్చిచెప్పారు. శనివారం ఇండియా టుడే టీవీ చానల్ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు. 'బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాపై హిందూ వ్యతిరేక పార్టీ అనే ముద్ర వేశారు. మా పార్టీకి అతిపెద్ద నేత ఎవరు? మహాత్మాగాంధీ. మహాత్మాగాంధీని తుపాకీతో కాల్చినప్పుడు ఉచ్ఛరించిన చివరి పదాలు హే రామ్.. మరి మేం హిందూ వ్యతిరేక పార్టీ ఎలాగవుతాం? కానేకాదు' అని ప్రియాంక పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ ప్రచారంపై దృష్టి పెట్టేందుకే తాను ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని ప్రియాంక తెలిపారు. రాహుల్‌గాంధీ, తాను ఇరువురూ ఎన్నికల్లో పోటీ చేస్తే బీజేపీకే మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్తులోనైనా ఎన్నికల్లో పోటీ చేస్తారా? అని ప్రశ్నించగా, 'నేను పోటీ చేయాలని పార్టీలోనివారు భావిస్తే.. అప్పుడు పోటీ చేస్తా' అని చెప్పారు. కాగా, యూపీలోని రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రాహుల్‌గాంధీ ఈ నియోజకవర్గాన్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాయ్‌బరేలీ మరోసారి ఈ దేశానికి ప్రగతి దారి చూపాలని వ్యాఖ్యానించారు. రాహుల్ ఎప్పుడూ ప్రజల్లోనే ఉన్నారు. దేశం గుండె చప్పుడు ఆయనకు తెలుసు. అందుకే మంచి ప్రధాని అవుతారు. అయితే, ఎన్నికలు ముగిశాక ఇండియా కూటమి దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

భూమి వ్యవహారంలో గొడవ

హైదరాబాద్ కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల రెవెన్యూ పరిధిలోని సుచిత్ర ప్రాంతంలోని 1.11 ఎకరాల భూ వివాదంలో గొడవకు సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని.. ఆయన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిపైనా కేసు నమోదు చేశారు. సర్వేనంబరు 82, 83లోని ఈ భూమి మాది అంటూ శ్రీనివాస్ రెడ్డి, మరో 15 మంది కలిసి శనివారం తెల్లవారుజామున కోర్టు పత్రాలను వెంట బెట్టుకొని వచ్చారు. అక్కడున్న ఆటో షెడ్లు, సీసీ కెమెరాలు తీసేశారు. ప్రహరీని ఓ వైపు కూల్చేశారు. 1.11ఎకరాల భూమి పరిధి మేరకు వారంతా రేకులతో ప్రహరీని ఏర్పాటు చేశారు. అందులో టెంట్ వేసుకొని కూర్చున్నారు. విషయం తెలిసి మల్లారెడ్డి, ఆయనఅల్లుడు రాజశేఖర్‌రెడ్డి, కుమారుడు భద్రారెడ్డి, అనుచరులతో కలిసి స్థలం వద్దకొచ్చారు. శ్రీనివాస్‌రెడ్డి ఇతర వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న రేకుల ప్రహరీ, టెంట్‌ను తన అనుచరులతో కలిసి కూల్చేశారు. ఇరువర్గాల మధ్య తోపులాటలతో ఆ ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి అగ్రహంతో పలువురిపై చేయి చేసుకున్నారు. పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు ఆధ్వర్యంలో ఏడు పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆయన అనుచర వర్గాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అండతోనే శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరవర్గంతో వచ్చి ప్రహరీని కూల్చి, షెడ్లను నేల మట్టం చేశారని మల్లారెడ్డి మండిపడ్డారు. తాము సుచిత్రలోని సర్వే నంబరు 82,83ల్లో అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి 2.20 ఎకరాలను దూల్‌చంద్ సిల్క్ పరిశ్రమ యాజమాన్యం నుంచి కొన్నామని చెప్పారు. ఈ స్థలం కోసం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ 8నెలల క్రితం తమ వద్దకు వచ్చారని, తమకు సంబంధించిన వారి భూమి మీ అధీనంలో ఉందని చెప్పారని పేర్కొన్నారు. సర్వే నంబర్ 82లో పట్టాదారుగా ఉన్న సుదమా వద్ద తాము 1.11 ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, ఆ భూమిని 15మందిమి 400గజాల చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకొని 2016వరకు పొజిషన్‌లో ఉన్నామని తెలిపారు. తాము సేల్‌డీడ్ చేసుకున్నామని, ఏడీ సర్వే, రెవెన్యూ సర్వే చేసి మల్లారెడ్డికి 1.29 గుంటలు ఉందని హద్దులను కూడా అప్పట్లో ఏర్పాటు చేశారు. మా హద్దులో మేము బ్లూషీట్‌ను ఏర్పాటు చేసుకున్నామని, వాటిని తొలగించారని చెప్పారు. ఆయన వర్గీయులపై కేసు నమోదు చేశామని, ఇరువర్గాలను అదుపులోకి తీసుకొన్నామని, అంతా స్టేషన్‌లోనే ఉన్నారని ఏసీపీ రాములు తెలిపారు. కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతోందని, నివేదిక వచ్చాక ఉన్నతాధికారులకు, పోలీసులకు అందజేస్తామని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ చెప్పారు.

అంగన్వాడీ టీచర్ మర్డర్

72 గంటల్లోనే చేదించిన పోలీసులు

జయభేరి, ములుగు:

తాడ్వాయి మండల లోని కాటాపూర్ గ్రామం అంగన్వాడీ టీచర్ ఈనెల 14 న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదిం చారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ములుగు డి.ఎస్.పి ఎన్ రవీందర్ ఈ కేసు వివరాలను శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్, పస్రా సీఐ శంకర్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ.. మృతు రాలి కొడుకు రణం చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సైశ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి సీసీ పుటేజ్ ఆధారంగా వారి కాల్ డేటా ఆధారంగా పూర్తి ఆధారాలు సేకరించి నింది తులను పట్టుకున్నట్లు తెలిపారు. చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత ఈనెల 14వ తారీఖున అంగన్వాడిలో విధులు నిర్వహించు కుని తిరిగి వారి స్వగ్రామమైన చిన్నబోయి నపల్లికి బయలుదేరింది. ఆర్టీసీ బస్సు మిస్ కావడం తో అంతకుముందే పరిచ యం ఉన్న ఆకుదారి రామయ్య బైకుపై నాంపల్లి గ్రామ శివారులోని నీళ్ల గొర్రె వద్ద దించడం జరిగింది. అంతకు ముందే అక్కడే ఉన్నా పగిడి జంపయ్య నీలవరి వద్దకు మృతురా లని తీసుకెళ్లి అక్కడ ఆకుదారి రామయ్య, పగిడి జంపయ్య ఇద్దరూ ఆమెను అడవిలో కొద్దిదూరం తీసుకెళ్లి అత్యాచారం చేసి, ఆమె మెడలోని బంగారు గొలుసు తాడును లాక్కునే ప్రయత్నం చేశారు.

ఆమె ప్రతిఘడించడంతో పగిడి జంపయ్య ఆమె తలపై రాయితో కొట్టి, ఆమె స్కార్ఫ్ తో మెడకు చుట్టి హత్య చేసి, మృతురాలి మెడలో నుంచి మూడు తులాల బంగారం గొలుసు తీసుకొని హ్యాండ్ బాగ్ ను మొబైల్ ఫోన్ను అడవిలో దూరంగా పడేసి తిరిగి వారి రొయ్యూరు గ్రామానికి వెళ్లి పోయినట్లు తెలిపారు. శుక్రవారం 17వ తారీకు రోజున ఉదయం కాటాపూర్ క్రాస్ వద్ద వస్త్ర సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ పై హర్వాయి వైపు నుండి వస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కాగా నిందితులు రొయ్యూ రు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య (45), పగిడి జంపయ్య (42) గా నిందితులను గుర్తించినట్లు తెలిపారు. నిందితుల నుండి మోటార్ సైకిల్ హీరో గ్లామర్ టీఎస్ 16 ఈ కే 3264, మూడు తులాల పుస్తెలతాడు, పుస్తెలు హ్యాండ్ బ్యాగ్ మృతురాలి బ్యాంక్ పాస్బుక్, ఆధార్ కార్డును స్వాధీనం పరుచు కున్నట్లు తెలిపారు.

నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కాగా చాకచక్యంగా వ్యవహరించి అది తక్కువ సమయంలో నిధులను పట్టుకున్న పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్సై చింత నారాయణ, హెచ్ సి కిషన్, పిసి పూజారి రమేష్, జాజ సాంబయ్య, అప్పాల రమేష్, గోపు రాజీవ్, కాసగోని రాజేష్ పోలీసు లను ఉన్నతాధికారులు అభినందించారు.

ట్రెండింగ్ అవుతున్న డ్రై ప్రమోషన్

జయభేరి, హైదరాబాద్, మే 18:

సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఈకామర్స్ తదితర రంగాల్లో పనితీరులో ఎప్పటికప్పుడు సరికొత్త పోకడలు వాడుకలోనికి రావడం మనం చేస్తూనే ఉన్నాము. ప్రధానంగా కోవిడ్ సంక్షోభంలో సాఫ్ట్ వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, ఆ తర్వాత మూన్‌లైటింగ్, కాఫీ బ్యాడ్జింగ్, క్వెట్ క్విటింగ్ పేరుతో జాబ్ మార్కెట్లో కొత్త ట్రెండ్‌లు చూస్తూ వచ్చాము. దానిలో భాగంగానే ఇప్పుడు డ్రై ప్రమోషన్ అనే కొత్త ట్రెండ్ ప్రచారంలోకి వచ్చింది. ప్రభుత్వ రంగంలోనైనా ప్రైవేటు రంగంలోనైనా ఉద్యోగుల ప్రాథమిక లక్ష్యం తాను పనిచేసే సంస్థలో వేతనాలు సౌకర్యాల పెరుగుదలతో కూడిన పదోన్నతి సాధించడం. సాధారణంగా ఉద్యోగికి లభించే ప్రమోషన్ అతను పనిచేస్తున్న కాలాన్ని బట్టి అతని పనిచేస్తున్న తీరును బట్టి అతని నైపుణ్యాన్ని బట్టి పదోన్నతి కల్పించడం జరుగుతుంది. ఉద్యోగులు తనకు పదోన్నతి లభించడాన్ని సంతోషంగా భావిస్తారు. కారణం తనకు హోదాతో పాటు వేతనం పెంపు ఉంటుందని. అలా కాకుండా పదోన్నతి వచ్చి, వేతనంలో స్వల్ప పెరుగుదల వచ్చినా అటువంటి పదోన్నతిని తిరస్కరిస్తూ గత ఉద్యోగ బాధ్యతలను కొనసాగించే వాళ్ళు కూడా లేకపోలేదు. ప్రస్తుతం పదోన్నతులు విషయంలో పై పరిస్థితులకు భిన్నంగా ప్రపంచ జాబ్ మార్కెట్‌లో కొత్త ధోరణులు పుట్టుకొస్తున్నాయి. వాటిలో ప్రస్తుతం చర్చల్లో కనిపిస్తున్న ట్రెండ్ 'డ్రై ప్రమోషన్' ఈ ట్రెండ్ ప్రకారం ఉద్యోగికి ప్రమోషన్ ఇవ్వడం ద్వారా కంపెనీలో హోదా పెరుగుతుంది. పని భారం పెరుగుతుంది. బాధ్యతలు విస్తరిస్తాయి. కానీ వేతనం, ప్రోత్సాహకాలు మాత్రం మారవు. అంటే ప్రమోషన్ పేరిట లభించిన అదనపు బాధ్యతలను ఏ విధమైన అదనపు ద్రవ్య ప్రయోజనాలు లేకుండా నిర్వర్తించవలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో పరిశీలిస్తే.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, వేగంగా మార్పులు సంతరించుకుంటున్న సాంకేతికత, పరిశ్రమ అవసరాలు, సంక్షోభ పరిస్థితులు ఇవన్నీ కలిసి జాబ్ మార్కెట్లో ఈ నయా ట్రెండ్‌ను సృష్టించాయికోవిడ్ సమయంలో సాఫ్ట్‌వేర్ రంగానికి మంచి భూమ్ వచ్చింది. సాఫ్ట్‌వేర్ నిపుణులను అత్యధిక వేతనాలు ఇచ్చి అత్యధికులను నియమించుకున్నాయి కంపెనీలు. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, మధ్య ప్రాచ్యంలో అస్థిర పరిస్థితులు వంటి కారణాల వల్ల మార్కెట్‌కు అననుకూల పరిస్థితులు లేవు. దీంతో చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకు ప్రాజెక్ట్‌ల కొరత తీవ్రంగా వేధించడం మొదలయ్యింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ఉత్పాదక వ్యయంలో తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ దిశగా అన్ని కంపెనీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీలు భారీగా ఉద్యోగులను తగ్గించుకోవడం ప్రారంభించాయి. కొత్త నియామకాలు చేపట్టడం ఆపేశాయి. లేఆఫ్స్, రిమోట్ వర్క్, కృత్రిమ మేధ వినియోగం పేరుతో పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన వారిని సైతం ఆఫీసులకు పిలవడం మానేసాయి. దాదాపు అన్ని కంపెనీలు జీతాల పెంపు నిలిపేశాయి. ఉన్నత హోదాలో ఉండి అధిక జీతాలు పొందే వారిపై వేటు వేయడం ఆరంభించాయి. ఇదే సమయంలో వీరి స్థానాన్ని భర్తీ చేయడానికి జూనియర్లకు ప్రమోషన్ ఇవ్వడం మొదలు పెట్టాయి. అయితే ప్రమోషన్ పొందిన ఈ ఉద్యోగులకు మాత్రం హోదా పెంచారు తప్ప వేతనంలో కానీ, సౌకర్యాలలో కానీ ఏ విధమైన పురోగతి లేకుండా గత వేతనంతోనే అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అయితే వేతన పెరుగుదల లేకుండా జూనియర్ ఉద్యోగులు దీనిని స్వీకరిస్తారా? అంటే స్వీకరించక తప్పని పరిస్థితి నేడు నెలకొంది. నేడు చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్ ఇస్తున్న సంగతి నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ సమయంలో ఉన్న ఉద్యోగం ఉంటుందా.. ఉడుతుందా? అనే ఆందోళనకరస్థితిలో కంపెనీ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తున్నారుకంపెనీలు ప్రతిపాదించే ఈ 'డ్రై ప్రమోషన్' ట్రెండ్‌తో ఉద్యోగుల్లో ప్రమోషన్ వచ్చిందనే ఆనందం కన్నా బాధ్యతలు, పనిభారం పెరగడంతో వారిలో అశాంతి నెలకొనడం అత్యంత సహజం. అయితే కంపెనీ ప్రతిపాదనను తిరస్కరించే ధైర్యం మాత్రం ఉద్యోగులలో కనిపించడం లేదు. ఒకవేళ డ్రై ప్రమోషన్‌ను ఉద్యోగులు తిరస్కరిస్తే భవిష్యత్‌లో కంపెనీ నుండి సమస్యలు ఎదురు కావచ్చు అనే భయం కూడా వారిని వెంటాడుతోంది. దీనిని అవకాశంగా తీసుకున్న కంపెనీలు తమ ఉత్పాదక వ్యయం తగ్గించుకుని లాభాలు నిలబెట్టుకోవడానికి ఓ విన్నూత్న ట్రెండ్‌గా ఈ డ్రై ప్రమోషన్ ఉపయోగపడుతూ ఉంది. అయితే కార్పొరేట్ వర్గాలు మాత్రం దీనిపై భిన్నంగా స్పందిస్తున్నాయి. ఇది యాజమాన్యాలకు మాత్రమే కాదు ఉద్యోగులకు కూడా ప్రయోజనకరమే అని వాదిస్తున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం వేతనంలో పెరుగుదల లేకుండా పదోన్నతి చేపడుతున్న వారికి భవిష్యత్‌లో కంపెనీ మారినప్పుడు వేతనాలు అధికంగా లభించే అవకాశాలు డ్రై ప్రమోషన్ సహకరిస్తుంది అని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి.

గుర్రపు డెక్క తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

- దుర్గంధం తో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన.. అధికారులు స్పందించాలని విజ్ఞప్తి

✍ జయభేరి, మే 17:

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని దాయ రకుంట చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక వార్డు కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. దాయ రకుంట చెరువులో గుర్రపుడెక్క నిండిపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా చెరువులో చెత్త చెదారం కూడా నిండి పోయిందని అన్నారు. అయితే చెరువును శుభ్రం చేయాలని జనవరిలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ కు విన్నవించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క మరియు చెత్త చెదారాన్ని తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.



శ్రీ శివ్వంపేట పోచమ్మ మైసమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

✍ జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో శనివారం శ్రీ శివ్వంపేట పోచమ్మ మైసమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను గ్రామ పురోహితులు జగం శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున గ్రామ పరిధిలోని శ్రీ కట్ట మైసమ్మ, దుర్గమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మమైసమ్మ తల్లి ఆలయాల్లో వేపాకునీటితో ప్రదక్షణలు చేసి సాకలు పెట్టి, పరమాన్నం నైవేద్యంగా పెట్టి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పోచమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుపాకులు కృష్ణ, సారరామలింగం, శేఖర్ రెడ్డి, పుట్నాల నర్సింహ, తాళ్ళ జనార్దన్ రెడ్డి, మండల సురేష్ గౌడ్, నర్సింహ చారి, గ్రామస్తులు మల్లెల కృష్ణ, తిరుపతి, దేవేందర్, ప్రభాకర్, మల్లికార్జున్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

✍ జయభేరి, మేడ్చల్ :

తెలంగాణ రాష్ట్ర మొట్ట మొదటి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవిని శనివారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మర్యాదపూర్వకంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సుధాకర్, కుండ భానుచందర్ కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించి మాదిగ జాతి యువకులకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు పిడమర్తి రవి అని అన్నారు.

కేశవరంలో ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

- వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

✍ జయభేరి, మే 18 :

మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలోని శ్రీ బాలాజి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణలు, భాజా బజంత్రీలతో, భక్తుల నామస్మరణతో అలివేలు పద్మావతి సమేతా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండవగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మాజి జడ్పిటిసి, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆలయ కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జడ్పిటిసి హరివర్ధన్ రెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, మాజి చైర్మన్ మైసయ్య, ఎంపిటిసి హన్మంతరెడ్డి, వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వంగ లక్ష్మా రెడ్డి, వెంకటరమణరెడ్డి, గొనె మహేందర్ రెడ్డి, శంకర్ గౌడ్, తహాశీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, ఆర్ఐ నరేష్, కృపాకర్ రెడ్డి, భూమేష్ గౌడ్, రాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే క్రీడాకారిణి సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే

✍ జయభేరి, ఉప్పల్ :

చిలుక నగర్ డివిజన్ కి చెందిన సాయి తేజ ఇటీవల జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కరాటే పోటీలకు ఎంపిక అయ్యారు. చిలుకనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు ద్వారా క్రీడాకారుడు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారున్ని సన్మానించి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు.

రసాయన వ్యర్థాలతో చేపలు మృత్యువాత

✍ జయభేరి, ఘట్కేసర్:

మేడ్చల్ జిల్లా. ఘట్కేసర్ మండలం. ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో జవహర్ నగర్ డంపింగ్ యార్డు వ్యర్థాలు. కలవడం తో వేల చేపలు మృత్యువాత పడ్డాయి. రెండు రోజుల నుంచి కురిసిన వర్షానికి రసాయన వ్యర్థలు కలవడం వల్ల ప్రతి యేటా ఇలాగే చేపలు చనిపోతున్నాయి. దీంతో దాదాపు 700కుటుంబాలు ఈ చెరువు పై ఆధారపడి ఉన్నాయని, అలాగే రైతులు చెరువు నీళ్లపైనే ఆధారపడి పంటలు పండిస్తున్నారు కాబట్టి రైతులు కూడా నష్టపోయే పరిస్థితి ఉంది కావున ప్రభుత్వం స్పందించి గంగపుత్రలను రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎదులాబాద్ గ్రామ ప్రజలు అందరితో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ దగ్గర ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

భారీగా నల్ల బెల్లం, పట్టిక పట్టివేత

- వాహనం సీజ్, ఒకరిపై కేసు నమోదు

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలంలోని శేరిపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటిక ను శుక్రవారం పట్టుకున్నట్లు దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ హెచ్ఓ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు కి వెళితే అక్రమంగా నల్ల బెల్లం తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు దేవరకొండ ఎస్ హెచ్ ఓ బృందం చేరిపల్లి నుంచి దేవరకొండకు వెళ్లే రహదారిపై రూటు వాచ్ నిర్వహించి అక్రమంగా తరలిస్తున్నటువంటి 1350 కిలోల నల్ల బెల్లం,200 కిలోల పటిక ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారుగా 4,50,000 ఉంటుందని తెలిపారు. టీ ఎస్ 05 యూ ఎఫ్ 7775 టాటా ఎంట్రా గూడ్స్ క్యారియర్ వాహనము అదుపులో తీసుకొని ఒకరిపై కేసు బుక్ చేసి అరెస్టు చేశామని తెలిపారు. అక్రమంగా నల్ల బెల్లం పట్టిక, గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు. సోదాలు నిర్వహించిన వారిలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.సంతోష్, సబ్ ఇన్స్పెక్టర్లు నరసింహ, వీరబాబు ఎన్.కృష్ణ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్య వైశ్య సంఘం ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

✍ జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కుల ఆరాధ్య దేవత వాసవీ మాత జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య ఆడపడుచులు అమ్మవారికి అభిషేకం, సహస్ర పూర్వక అర్చన,సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు నీలిమ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొమురవెల్లి బద్రి నారాయణ గుప్త, పట్టణ అధ్యక్షుడు రవి గుప్త, వాసవి క్లబ్ అధ్యక్షుడు రమేష్, క్రిష్ణ మూర్తి గుప్త మాట్లాడుతూ.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి, భక్త జనులకు అభయ ప్రదాయిని అయిన వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతోత్సవాలను మేడ్చల్ మండలం లోని ఆర్యవైశ్యులందరం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి జీవన జ్యోతి, రాగం సునీత, చోలేటి భవాని, కొమురవేల్లి శ్రీ దేవి, గోలి జ్యోతి, కొమురవేల్లి స్వాతి, తాళ్లపల్లి రాధిక, తాళ్లపల్లి రాజేశ్వర్, కొముర వెల్లి శంకర్, గోలి ప్రకాష్, రాగం శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, గోలి శ్రీ ధర్, తాళ్లపల్లి శ్రీనివాస్, బద్రి నారాయణ, తాళ్లపల్లి శివకుమార్, మంచికట్ల విజయ్, తాళ్లపల్లి ఎల్ రాజు, తాళ్లపపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధలో తెలంగాణ ప్రపంచ రాజధానిగా తీర్చిదిద్దుతాం

- తెలంగాణా ప్రభుత్వం జూలైలో నగరంలో AI గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించాలని యోచిస్తోంది. ఆగస్టులో భారతదేశంలోనే తొలిసారిగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని యోచిస్తోంది : డి. శ్రీధర్ బాబు, ఐటీ మంత్రి

✍ జయభేరి, హైదరాబాద్, మే 18 :

మార్పు కోసం మేము అధికారం లోకి వచ్చాము. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో మార్పులు తీసుకురావడానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 10వ గ్రీన్ వార్షిక ఎఫ్ఎం సమ్మిట్ 2024లో శుక్రవారం అర్ధరాత్రి ఫెసిలిటీ మేనేజర్ల సమావేశంలో నగరంలోని నార్సింగిలో ప్రసంగించారు. దశాబ్ద కాలం నాటి తెలంగాణ ఫెసిలిటీ మేనేజర్స్ కౌన్సిల్ (టీఎఫ్ఎంసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ మేనేజర్ల సమ్మిట్‌కు మంత్రిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 1992లో ఐటీ, ఐటీ ఆధారిత పరిశ్రమలకు గట్టి పునాది పడిందని, అప్పటి నుంచి గడిచిన మూడు దశాబ్దాల్లో అనూహ్యంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంవత్సరాలుగా పర్యావరణ వ్యవస్థ కూడా అభివృద్ధి చేయబడింది. మన ఐటీ పరిశ్రమ గురించి మనమందరం గర్విస్తున్నాం. మా ప్రభుత్వం ఐదు నెలల క్రితం అధికారంలోకి వచ్చింది. మధ్యలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉంది. గత ప్రభుత్వ హయాంలో సాకారం చేయని ప్రజల కలలను నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత మూడు నెలలుగా 24x7/అహర్నిశలు పనిచేస్తున్నారు.

రాష్ట్రంలోని ఐటీ పరిశ్రమ గురించి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణకు మళ్లీ అత్యుత్తమ మేధావులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన ఐటీ పరిశ్రమ ఇప్పుడు నంబర్ టూ స్థానంలో ఉంది. మేము దానిని నంబర్ వన్ స్థానంలో చూడాలనుకుంటున్నాము. Y2K బగ్ సాఫ్ట్‌వేర్ పరిశ్రమకు మలుపు. ఇప్పుడు AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అలాంటి మరొక క్షణం. అందులో తెలంగాణ ముందంజ వేయాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని, అది ఆయన విజన్ అన్నారు. హైదరాబాద్‌ను 'భారతదేశపు AI రాజధాని'గా ఉంచాలని మేము కోరుకుంటున్నాము. హైదరాబాద్‌ను కృత్రిమ మేధ సిటీగా చూడాలన్నది మా కోరిక. AI కార్యకలాపాల కోసం హైదరాబాద్‌ను అత్యంత ప్రభావ నగరంగా చూడాలనుకుంటున్నాం.

మేము నగరాన్ని AI పరిశోధనకు నిలయంగా చూడాలనుకుంటున్నాము. AI ప్రపంచంలోని ప్రముఖులందరు ఇక్కడ నుండి పని చేయాలి. AI ఉత్పత్తులు మరియు సేవలు ఇక్కడి నుండి అభివృద్ధి చేయబడాలి. ప్రత్యేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ కోరుతోంది. హైదరాబాద్‌ను భారతదేశపు 'AI రాజధాని'గా ఉంచడానికి మేము ఇప్పటికే 200 ఎకరాల భూమిని కేటాయించాము. AI సిటీ రేపటి పని కోసం ఒక నగరం అవుతుంది. మాకు ఖచ్చితంగా TFMC (తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్) సేవలు అవసరమవుతాయి అని ఆయన అన్నారు.

AI త్వరలో మానవ జీవితంలోని ప్రతి అంశంలో సంగ్రహిస్తుందని భావిస్తున్నారు. మనము ఆ సాంకేతిక అభివృద్ధిలో ముందంజలో ఉండటానికి ముందస్తుగా నాయకత్వం వహించాలనుకుంటున్నాము. టెక్నాలజీ ఆధారిత వృద్ధిని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం జూలైలో హైదరాబాద్‌లో కృత్రిమ మేధ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించాలని యోచిస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాలా మంది AI మేధావులు

సమ్మిట్‌లో పాల్గొంటారని మేము ఆశిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం కృత్రిమ మేధ ను తన పాలనలోకి తీసుకుంటుందని/వినియోగించుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు.

మరో ముఖ్యమైన అంశం అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఈ సంవత్సరం ఆగస్టులో నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు. ఇది అత్యుత్తమ గ్లోబల్ సంస్థలతో సమానంగా ఉంటుంది. ఇది హైదరాబాద్ నగరానికి ఐఎస్‌బి లాంటి మరో ల్యాండ్‌మార్క్‌గా మారనుంది. అలా చేయడం ద్వారా పరిశ్రమ, విద్యాసంస్థల మధ్య ఇప్పుడు ఉన్న దూరాన్ని పూరించాలనుకుంటున్నాము. ప్రస్తుతం విధివిధానాలను ఖరారు చేస్తున్నాం. అయితే, దాని రాజ్యాంగం, విధివిధానాలు, విధాన ఫ్రేమ్‌వర్క్‌లు మొదలైన వాటిపై నిపుణుల నుండి సూచనలు, వృత్తిపరమైన నైపుణ్యాన్ని మేము స్వాగతిస్తున్నాము. శ్రీధర్ బాబు 10వ గ్రీన్ యాన్యువల్ ఎఫ్ఎమ్ సమ్మిట్ 2024లో దీన్ని సాధ్యం చేసిన భాగస్వాములకు ప్రశంసా జ్ఞాపికలను అందజేశారు. అనంతరం టీఎఫ్ఎంసీ సోషల్ ఎక్సలెన్స్ అవార్డులు, గ్రీన్ అవార్డులను ప్రదానం చేసింది. సోషల్ ఎక్సలెన్స్ అవార్డులను పలువురు ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. 20232024 ఉత్తమ గ్రీనింగ్ ది ఫ్యూచర్ అవార్డును L & T మెట్రోకు అందించారు. ఎకో వారియర్స్MSN ల్యాబ్స్: బెస్ట్ సస్టైనబుల్ సొల్యూషన్స్ మైహోమ్ గ్రూప్, ఎర్త్ ఛాంపియన్ అవార్డు...సత్వ నాలెడ్జ్ సిటీ, రహేజా మైండ్‌స్పేస్‌కు గ్రీన్ ఇన్నోవేషన్ అవార్డు, Qనగరానికి గ్రీనర్ టుమారో అవార్డును రూపొందించడం, దివ్య శ్రీ NSLకి సస్టైనబిలిటీ ఇన్ యాక్షన్ అవార్డు, RMZకి ఎకో ట్రైల్‌బ్లేజర్ అవార్డు, మైక్రోన్‌కు ఎకో ఛాంపియన్ అవార్డు, మైక్రోసాఫ్ట్‌కు ఎన్విరాన్‌మెంటల్ స్టీవార్డ్‌షిప్ అవార్డు, TCSకు ఎకో అడ్వకేట్ లీడర్‌షిప్ అవార్డు, ఇన్ఫోసిస్‌కు ఎకో ఇన్నోవేషన్ ట్రైల్‌బ్లేజర్ అవార్డు, GMRకి గ్రీన్ లీడర్‌షిప్ ఇన్నోవేషన్ అవార్డు, NSLకి సస్టైనబిలిటీ క్యాటలిస్ట్ అవార్డు, ఇన్నోపోలిస్‌కు ఎకోకాన్షియస్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ అవార్డు, ఎక్స్‌ట్రాకు గ్రీన్ టెక్నాలజీ ఇంటిగ్రేషన్ అవార్డు, ఎల్‌టిఐ మైండ్‌ట్రీకి కన్జర్వేషన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం చేశారు. దీని తరువాత హ్యాం డ్లూమ్ ర్యాంప్ వాక్ నిర్వహించబడింది, దీనిలో 21 ఐటీ కంపెనీలకు చెందిన ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ నిపుణులు పురుషులు, మహిళలు చేనేత వస్త్రాలను ధరించి ర్యాంప్‌పై నడిచారు. ప్రతి సంవత్సరం FM సమ్మిట్ యొక్క వార్షిక లక్షణం అయిన ఇటువంటి ర్యాంప్ వాక్ వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే, పేద నేత కార్మికులకు ప్రోత్సాహం లభించేలా ప్రజలు కనీసం వారానికి ఒకసారి చేనేత దుస్తులను ధరించేలా ప్రోత్సహించడం. ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ (FM) అనేది నిర్మాణాత్మక వాతావరణం యొక్క కార్యాచరణ, సౌకర్యం, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా వ్యాపారం, జీవితాలను మెరుగుపరిచే వృత్తి అని, ప్రపంచవ్యాప్తంగా 25 మిలియన్ల మంది దీనిని అభ్యసిస్తున్నారని తెలంగాణ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ (TFMC) అధ్యక్షుడు అన్నారు. సత్యనారాయణ మథాల సమ్మిట్ భవిష్యత్ సాంకేతికత, ప్రతి ఫెసిలిటీ మేనేజర్ రాబోయే 10 సంవత్సరాలలో ఉపయోగించే AI పద్ధతులపై దృష్టి సారించింది.

అక్రమంగా తరలిస్తున్న ఆవులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

✍ జయభేరి, దేవరకొండ :

52 ఆవు దూడలను అక్రమంగా తరలిస్తున్న వాహనంను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన దేవరకొండ మండలం లోని పడమటిపల్లి గ్రామ శివర్లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 3 గంటల సమయంలో తెల్లవారుజామున దూడల వాహనాన్ని పోలిస్ స్టేషన్ కు తరలిస్తుండగా కొండభీమనపల్లి శివరులో ఇరువర్గాలు పరస్పరం గొడవ పడుతుండగా, పోలీసులను చూసి తప్పించుకున్నారు. రెండు గ్రూపులుగా ఏర్పడి, ఎస్.శేఖర్ గౌడ్, మరికొందరు దూడలను తరలిస్తన్నా వాహనంకు చెందిన వారు కాగా, మరో గ్రూప్ ఆర్.కృష్ణ, మరికొందరు హైదరాబాద్, సంబంధిత యజమానికి మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు విచారణలో తెలిసింది. వారు కర్రలు మరియు రాడ్లతో ఒకరితో ఒకరు వాగ్వాదానికి దిగారు, వారిలో ఆర్. కృష్ణ అనే వ్యక్తికి రక్త స్రావం జరిగిందని, వారి కారు ధ్వంసం అయ్యిందని, ఇద్దరిపై కేసులు నమోదు చేయబడ్డాయని దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవములు

✍ జయభేరి, నల్గొండ జిల్లా:

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారుజామున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సుప్రభాతం విగ్నేశ్వర పూజ 102 కలశములచే పంచామృత అభిషేకం వాసవి మాత పారాయణం మహిళలచే కుంకుమార్చన వాసవి యజ్ఞము హారతి మంత్రపుష్పం మధ్యాహ్నం ప్రసాదం భోజనం మహిళల చే కోలాటం పల్లకి సేవ అమ్మవారి ఉయ్యాల ఊరేగింపు తదిత కార్యక్రమాలను భక్తులచే నిర్వహించారు. అమ్మవారి దీవెనలు కటాక్షం ప్రజలందరిపై ఉండాలని వారు అమ్మవారికి చీరలతో అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, కర్నాటి పురుషోత్తం, నీల సంజీవ్ కుమార్, లకుమారపు మల్లయ్య, సముద్రాల సహదేవ్, నీల బిక్షమయ్య, ఆతుకూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొని తీరాల్సిందే

- మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్ ...

✍ జయభేరి, హైదరాబాద్ :

రేవంత్ ప్రభుత్వం ఆరో మాసం లోకి ప్రవేశించింది. మొదటి ఆరు మాసాలు చాలా కీలకం. ఎవరికైనా గ్రేడింగ్ ఇవ్వాలంటే మొదటి ఆర్ నెలలు ముఖ్యమైనవి. రేవంత్ రెడ్డి ఈ ఆరునెలల్లో తన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం అని చెప్పుకోవడానికి ఏమీ లేదని బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. నేటి కేబినెట్ సమావేశం లో మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటున్నాం. రైతు బంధు దేశం లోనే మొదటి సారి అమలు చేసిన ఘనత కేసీఆర్ ది. .పీఎం సహా అనేక రాష్ట్రాల సీఎం లు రైతు బంధు ను ప్రశంసించారు ..ఇదే అనేక రైతు పెట్టుబడి సాయం పథకాలకు స్ఫూర్తి. రైతుబంధు అనేది కాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ . రోహిణీ కార్తె లో తొలకరి జల్లులు వస్తాయి . సగటు రైతు పెట్టుబడి కోసం రోహిణి కార్తె లో పిల్లి కూన లో తిరుగుతూఉంటారు. .రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కేసీఆర్ రైతు బంధు పథకం తెచ్చారు. దున్నెపుడే రైతుకు పెట్టుబడి సాయం వస్తే ఉపశమనం గా ఉంటుంది. రేవంత్ యాసంగి రైతు బంధు పంటలు కోసే సమయానికి ఇచ్చారు. ఈ సారి అలాంటి తప్పు చేయకుండా రైతు భరోసా ను రోహిణి కార్తె లో విడుదల చేసేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకోవాలి. జూన్ మొదటి వారం లోనే రైతులకు ఎకరాకు 7500 రూపాయలు విడుదల చేయాలి ..ఆ దిశగా కేబినెట్ లో నిర్ణయించాలి. వర్షాకాలం లోనే ఎక్కువగా సన్న రకాల ధాన్యం పండిస్తారు. రబీ లో నూకల శాతం ఎక్కువగా ఉంటుందని రైతులు సన్న రకాలు సాగు చేయరు. క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ సన్న వడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమే. అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాల్సిందే. తిట్ల మీద కాకుండా రైతులకు మేలు చేయడం పై కేబినెట్ మీటింగ్ లో చర్చించాలి. నస్ ను బోగస్ గా మార్చకండి. రేవంత్ కు ఇదే కీలకమైన కేబినెట్ సమావేశం ..మంచి నిర్ణయాలు తీసుకోవాలి. ఎన్నికలకు ముందు సన్నవడ్లకే బోనస్ అని సీఎం అంటే కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా వచ్చి ఉండేవి కావు. తడిసిన ధాన్యం రైతుల దగ్గర ఎంత ఉన్నా ఈ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరాల్సిందే నని అయన అన్నారు.

ఆఫీసులో మధ్యాహ్నం నిద్ర వస్తే? న్యాప్ ప్యాడ్ గురించి తెలుసుకోవాల్సిందే!

✍ జయభేరి, హైదరాబాద్, మే 17 :

మీరు మీ కార్యాలయాల్లో నిద్ర పోవాల్సి వస్తే, మీకు పగటి నిద్ర కావాల్సి వస్తే? మీకు అందుబాటులో ఉన్న ఎంపికలు ఏమిటి? ఫ్రాంక్‌గా చెప్పడానికి చాలా ప్రత్యామ్నాయాలు లేవు. నార్సింగిలోని అడ్రస్ కన్వెన్షన్‌లో TFMC (తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్) యొక్క 10వ జాతీయ సమ్మిట్ 2024లో అర్బన్ నాప్, అనగా పవర్ క్విక్ నాప్ కోసం ఒక వినూతన పరిష్కార మార్గం ప్రదర్శనకు ఉంచబడింది. అదే అర్బన్ న్యాప్ ఇది సమ్మిట్‌లో SPICA ద్వారా ప్రదర్శించబడే నాప్ ప్యాడ్. ఇది ఒక ప్రత్యేకమైన కార్పొరేట్ వెల్‌నెస్ చొరవ. ఇది మానవ ఉత్పాదకత మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు.

ఒత్తిడి అలసటతో ఉన్న సిబ్బంది ద్వారా వచ్చే ఉపవాంఛనీయ పనికి గణనీయమైన ఖర్చు జోడించబడిందని ప్రపంచవ్యాప్తంగా యజమానులు గుర్తిస్తున్నారు. బాగా విశ్రాంతి పొందిన మెదడు సమర్థవంతమైన, అధికప్రామాణిక పని యొక్క రోజుకి కీలకం. కార్యాలయంలో నిద్రపోవడం వల్ల పని సామర్థ్యం & సిబ్బంది శ్రేయస్సుపై ప్రయోజనాలు ఉన్నాయని ఇప్పుడు నిరూపించబడింది.

రూ. 7.5 లక్షల ఖరీదు లేదా రూ. 30,000/నెలవారీ అద్దెతో లభించే ప్యాడ్‌లో జీరో గ్రావిటీ సీట్, జెంటిల్ బ్యాక్ మసాజ్, ఆక్సిజన్ థెరపీ, మెడిటేషన్ మ్యూజిక్, వెంటిలేటెడ్ సీట్, ఫ్రెష్ ఎయిర్ ఇన్‌లెట్, టైమ్డ్ వేకింగ్, మొబైల్ యాప్ బుకింగ్ ఉన్నాయి. మధ్యాహ్నం పవర్ న్యాప్ (పగటి నిద్ర) మీ శరీరం, మనస్సును రీఛార్జ్ చేయగలదుమీ రోజులోని రెండవ భాగాన్ని పరిష్కరించడానికి అవసరమైన శక్తిని అందిస్తుంది అని TFMC ప్రెసిడెంట్ సత్యనారాయణ మతాల అన్నారు.

ఇది ప్రతి కార్పొరేట్ హౌస్, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్‌పోర్ట్‌లో తప్పనిసరిగా ఉండాల్సిన అద్భుతమైన వెల్‌నెస్ పరికరం. మధ్యాహ్నం 10 నుండి 20 నిమిషాల పవర్ న్యాప్ ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది, మీ మోటార్ నైపుణ్యాలను పదును పెట్టగలదు...

చిన్నస్వామిలో భారీ ఛేదనకు దిగిన చెన్నైకి భారీ షాక్. 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. విధ్వంసక ఆటగాళ్లు డారిల్ మిచెల్(4), రుతురాజ్ గైక్వాడ్(0)లు పెవిలియన్ చేరారు. దయాల్ ఓవర్లో మిచెల్ ఆడిన బంతిని కోహ్లీ అద్భుతంగా క్యాచ్ పట్టాడు.

రెండు వికెట్లు కోల్పోయిన చెన్నై

తొలి బంతికే మ్యాక్సీ మ్యాజిక్..

చిన్నస్వామిలో భారీ ఛేదనకు దిగిన చెన్నైకి భారీ షాక్. 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. విధ్వంసక ఆటగాళ్లు డారిల్ మిచెల్(4), రుతురాజ్ గైక్వాడ్(0)లు పెవిలియన్ చేరారు. దయాల్ ఓవర్లో మిచెల్ ఆడిన బంతిని కోహ్లీ అద్భుతంగా క్యాచ్ పట్టాడు.
అంతే.. చెన్నై డగౌట్‌లో ఆందోళన మొదలైంది. క్రీజులోకి వచ్చిన సీనియర్ ఆటగాడు అజింక్యా రహానే(6) దంచేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఓపెనర్ రచిన్ రవీంద్ర 10 పరుగులతో ఆడుతున్నాడు. మూడు ఓవర్లకు చెన్నై స్కోర్.. 25/2. ఆ జట్టు విజయానికి ఇంకా 194 రన్స్ కావాలి.
ప్లే ఆఫ్‌స్‌లో నిలవాలంటే గెలవక తప్పని పోరులో రాయల్ చాలెంజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారు. సొంత ప్రేక్షకుల సమక్షంలో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఉతికారేశారు. కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్(54) హాఫ్ సెంచరీతో విరుచుకుపడగా.. విరాట్ కోహ్లీ(47) తన బ్యాట్ పవర్ చూపించారు. ఈ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉన్న రజత్ పాటిదార్(41), కామెరూన్ గ్రీన్(38 నాటౌట్) మెరుపు బ్యాటింగ్‌తో అలరించారు. దాంతో, ఆర్సీబీ నిర్ణీత ఓవర్లో 5 వికెట్ల నష్టానికి 218రన్స్ కొట్టింది.

కష్టాల్లో చెన్నై సూపర్ కింగ్స్

ఆర్సీబీ నిర్దేశించిన భారీ ఛేదనలో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన సీఎస్కే మరో వికెట్ పారేసుకుంది. డేంజరస్ అజింక్యా రహానే(33) ను ఫెర్గూసన్ వెనక్కి పంపాడు. ఓపెనర్ రచిన్ రవీంద్ర(39)తో కలిసి రహానే మూడో వికెట్‌కు 66 రన్స్ జోడించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ఫెర్గూసన్ విడదీసి ఆర్సీబీకి బ్రేకిచ్చాడు. 10 ఓవర్లకు చెన్నై స్కోర్.. 87/3. ఆ జట్టు విజయానికి ఇంకా 132 రన్స్ కావాలి.
రెండొందల ఛేదనలో చెన్నై స్టార్లు డారిల్ మిచెల్(4), రుతురాజ్ గైక్వాడ్(0)లు స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరారు. దయాల్ ఓవర్లో మిచెల్ ఆడిన బంతిని కోహ్లీ అద్భుతంగా క్యాచ్ పట్టాడు. అంతే.. చెన్నై డగౌట్‌లో ఆందోళన మొదలైంది.

డూప్లెసిస్ హాఫ్ సెంచరీ..

సొంత మైదానంలో ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్(0) హాఫ్ సెంచరీ బాదాడు. చెన్నై స్పిన్ ఉచ్చును ఛేదిస్తూ బౌండరీలు బాదుతున్న ఫాఫ్ అర్ధశతకంతో జట్టును ఆదుకున్నాడు. జడేజా ఓవర్లో రెండు భారీ సిక్స్‌లు బాదిన డూప్లెసిస్ ఆ తర్వాత తీక్షణ ఓవర్లో సింగిల్ తీసి యాభై పూర్తి చేసుకున్నాడు. అయితే.. శాంట్నర్ ఓవర్లో రజత్ పాటిదార్(11) కొట్టిన బంతి వికెట్లకు తాకడంతో డూప్లెసిస్ రనౌట్ అయ్యాడు. దాంతో, 13 ఓవర్లకు ఆర్సీబీ 2 వికెట్ల నష్టానికి 114 రన్స్ కొట్టింది.
టాస్ ఓడిన బెంగళూరుకు ఓపెనర్లు ఫాఫ్ డూప్లెసిస్(12), విరాట్ కోహ్లీ (19)లు శుభారంభమిచ్చారు.
అయితే.. మూడో ఓవర్ తర్వాత వాన రావడంతో ఆర్సీబీ పరుగుల వరదకు బ్రేక్ పడింది. ఇక వాన తగ్గాక బంతి బాగా టర్న్ కావడంతో ఆర్సీబీ ఓపెనర్లు రన్స్ తీయలేక ఇబ్బంది పడ్డారు.
స్ట్రాటజిక్ బ్రేక్ తర్వాత దంచుడు మొదలెట్టిన ఆర్సీబీ ఓపెనర్ విరాట్ కోహ్లీ(47) ఔటయ్యాడు. శాంట్నర్ వేసిన 10వ ఓవర్లో సిక్సర్ బాదిన విరాట్.. ఆ తర్వాత బంతికి భారీ షాట్ ఆడాడు. అక్కడే కాచుకొని ఉన్న డారిల్ మిచెల్ బంతిని అద్భుతంగా పట్టుకున్నాడు. దాంతో, 78 పరుగుల వద్ద ఆర్సీబీ తొలి వికెట్ పడింది. ఆ కాసేపటికే శాంట్నర్.. డూప్లెసిస్‌ను రనౌట్ చేసి బెంగళూరును దెబ్బకొట్టాడు.

కావ్య మారన్ మొత్తం ఆస్తుల విలువ ఎంతో తెలుసా?

ఐపీఎల్‌లోనే కాదు ఆస్తిలో ఎస్ఆర్‌హెచ్ సీఈవో టాప్

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ ఫ్రాంచైజ్ ఓనర్ కావ్య మారన్ పేరు తెలియని క్రికెట్ అభిమాని ఉండదు. సన్‌రైజర్స్ ఆడే ప్రతి మ్యాచ్‌కు కావ్య మారన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుంది. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో క్రికెట్ అభిమానుల మనసులను దోచేస్తుంటుంది.

సన్‌రైజర్స్ టీమ్‌కు సీఈవోగా, సహభాగస్వామిగా కావ్య మారన్ వ్యవహరిస్తోంది. జట్టును సమిష్టిగా ముందుకు నడపటంలో కావ్య మారన్ తీసుకునే ధైర్యవంతమైన నిర్ణయాలు ఓ కారణమని టీమ్ మేనేజ్‌మెంట్ చెబుతోంటుంది. 2018లో సన్‌రైజర్స్ జట్టు బాధ్యతలను కావ్య మారన్ తీసుకున్నది. ఆ ఏడాది సీఈవోగా అపాయింట్ అయ్యింది. యూకేలో ఎమ్‌బీఏ పూర్తిచేసిన కావ్య మారన్ తండ్రితోకలిసి సన్ టీవీ నిర్వహణ బాధ్యతల్ని కూడా చూసుకుంటోంది. బిజినెస్‌తో పాటు ఐపీఎల్ ద్వారా కావ్య మారన్ ప్రతి ఏటా భారీగానే ఆదాయాన్ని సొంతం చేసుకుంటోంది. కావ్య మారన్ మొత్తం ఆస్తుల విలువ 409 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్ ఆస్తుల విలువ 19 వేల కోట్లుగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.
కావ్య మారన్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2024లో ఇప్పటికే ప్లేఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకున్నది. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. కావ్య మారన్ సోషల్ మీడియాకు దూరంగా ఉంటుంది. ఆమెకు అఫీషియల్‌గా ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్ లేవు.

మంచి నిద్ర కోసం ముందుగా చేయాల్సినవి..

మంచి నిద్ర మంచి ఆరోగ్యాన్నిస్తుంది. సరైన నిద్రలేకుంటే మొత్తం శ్రేయస్సు దెబ్బతింటుంది. నిద్రకు ముందు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి.

ఆరోగ్యానికి నిద్ర చాలా అవసరం. కానీ నిద్ర లేకపోవడం మన ఆరోగ్యాన్ని చాలా చెడుగా ప్రభావితం చేస్తుంది. తరచుగా తీవ్రమయ్యే ఆరోగ్య సమస్యలను నివారించడంలో మంచి రాత్రి నిద్ర చాలా సహాయపడుతుంది. కానీ మీ శరీరానికి తగినంత నిద్ర లేకపోతే అది మిమ్మల్ని ఎక్కువ ప్రమాదంలో పడేస్తుంది. కనీసం ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. కొన్ని జీవనశైలి మార్పులు మీ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఈ పరిస్థితులను పరిష్కరించడానికి తీసుకునే పోషకాలు చాలా సహాయపడతాయి. మన నిద్రను ప్రేరేపించే మార్గాలను పరిశీలిస్తున్నప్పుడు మనం అందరం పరిగణించవలసిన ముఖ్యమైన అంశం పోషకాహారం. దీని లోపం తరచుగా మీ ఆరోగ్యానికి సమస్యలను కలిగిస్తుంది. అయితే ఎలాంటి పోషకాలు తినాలో చూద్దాం.
విటమిన్ డి : విటమిన్ డి శరీరానికి చాలా అవసరం. ఎందుకంటే శరీరంలో విటమిన్ డి తక్కువగా ఉంటే, అది శరీరంలోని ఇతర పోషకాలను గ్రహించదు. ఇది తరచుగా నిద్ర రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. ఫలితంగా ఇది నిద్ర సమస్యలు, తక్కువ నిద్ర వ్యవధి, రాత్రి మేల్కొనడానికి కారణమవుతుంది. ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి.
మెగ్నీషియం : శరీరానికి మెగ్నీషియం అవసరం. ఇది మీ ఆరోగ్యానికి చాలా సహాయపడుతుంది. మెగ్నీషియం లోపం తరచుగా నిద్రను ప్రభావితం చేస్తుంది. మెగ్నీషియం శరీరానికి విశ్రాంతినిస్తుంది. మెగ్నీషియం ఆందోళనను తగ్గించడానికి, ఆరోగ్య సమస్యలను నివారించడానికి అవసరం. మీరు మెగ్నీషియం అధికంగా ఉండే గింజలు, బచ్చలికూర, అరటిపండ్లు, అవకాడోలు, బంగాళదుంపలు వంటి వాటిని తినాలి, తద్వారా మీ శరీరం త్వరగా నిద్రపోతుంది.
పండ్లు తీసుకోవాలి : పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా తీసుకోవాలి. ఇది నిద్రకు సంబంధించినది. నెయ్యి, అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లు అన్నీ ఒమేగా 3కి అద్భుతమైన మూలాలు. చిక్‌పీస్, బంగాళదుంపలు, అరటిపండ్లు కూడా నిద్రకు ముందు తినాలి. దీన్ని రెగ్యులర్ గా తీసుకునే వారిలో నిద్ర సంబంధిత సమస్యలను పూర్తిగా దూరం చేస్తుంది.
ఐరన్: ఐరన్ శరీరానికి చాలా అవసరం. తరచుగా శరీరంలో ఐరన్ లోపం నిద్ర నాణ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఐరన్ లోపం తరచుగా మీ నిద్రతో సమస్యలను కలిగిస్తుంది. మీరు జాగ్రత్తగా ఉండాలి. ఉసిరికాయ, బార్లీ, కాయధాన్యాలు, సోయాబీన్స్, ఖర్జూరంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. నిద్రకు ముందు వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యంలో గొప్ప మార్పులు వస్తాయి.
విటమిన్ B6: ఆరోగ్యానికి విటమిన్ B6 అవసరం. మీకు నిద్రలేమి డిప్రెషన్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. విటమిన్ B6 సెరోటోనిన్, మెలటోనిన్ హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇవన్నీ మంచి నిద్ర, విశ్రాంతి, మంచి మానసిక స్థితికి సహాయపడతాయి. మీరు విటమిన్ B6ను తీసుకోవాలి. ఇవన్నీ నిద్రలేమి వంటి సమస్యలను ఎదుర్కొంటున్నవారు తప్పనిసరిగా ఆచరించాలి. అప్పుడే మంచి నిద్ర మీకు సొంతమవుతుంది. లేదంటే మొత్తం ఆరోగ్యం దెబ్బతింటుంది. నిద్ర అనేది అందరికీ చాలా ముఖ్యమైనది. అందుకోసం సరైన విధానాలను పాటించాలి. రోజూ 8 గంటల నిద్ర మనిషి అవసరం. లేదంటే మొత్త ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది. నిద్రకు ముందు ఎలాంటి నెగెటివ్ ఆలోచనలు పెట్టుకోకూడదు.

మూవీభేరి

సుస్వరాల డియర్ ఉమ

తెలుగమ్మాయిలు కథానాయికలుగా నటించడమే గగనమైపోతున్న ఈ రోజుల్లో.. ఓ తెలుగుమ్మాయి కథకురాలిగా, కథానాయికగా, నిర్మాతగా మూడు బాధ్యతలను నిర్వర్తించడం అంటే సాధారణమైన విషయం కాదు. అందుకే సుమయారెడ్డిని 'సూపర్' అంటున్నాయ్ ఫిల్మ్ వర్గాలు. 'డియర్ ఉమ' అనే సినిమాకు ఆమె కథని అందించడమే కాక, కథానాయికగా నటిస్తూ, సినిమాను నిర్మిస్తున్నది. పృథ్వీరాజ్ అంబర్ ఇందులో కథానాయకుడు. సాయి రాజేశ్ మహాదేవ్ దర్శకుడు. నేడు సుమయారెడ్డి పుట్టినరోజు. ఈ సందర్భంగా 'డియర్ ఉమ' స్పెషల్ పోస్టర్‌ని, పాటను విడుదల చేశారు. 'నీవెవరో..' అంటూ మెలోడీగా సాగిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని సుమయారెడ్డి తెలిపారు. రథన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

ఎప్పటికైనా శ్రీదేవి రేంజ్‌కు వెళ్లాలి..

'మెహబూబా' అంటూ తెలుగు ప్రేక్షకులను పలకరించింది. 'డీజే టిల్లు' లవర్‌గా యువత గుండెల్లో చోటు దక్కించుకుంది నేహా శెట్టి. టిల్లు బతుకును బర్బాత్ చేసిన రాధికగా మరోమారు 'టిల్లు స్క్వేర్'లో గెస్ట్ రోల్‌లో తళుక్కుమన్నది. త్వరలోనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో కలిసి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నది ఈ కన్నడ కుట్టి. పొట్టి డ్రెస్సుల్లో అందాలు ఆరబోస్తేనేమి, నిండైన దుస్తులతో గుండెల్లో దూరితేనేమి.. టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకుపోతున్నది. ఓవైపు గ్లామర్ డోస్ పెంచేసి, రొమాన్స్‌తో మత్తెక్కించేస్తూనే మరోవైపు లంగావోణీలో అచ్చతెలుగు ఆడపిల్లను మరిపిస్తున్న ఈ బ్యూటీ.. నాకు పాజిటివ్ నేచర్ ఎక్కువ. ఏది జరిగినా మన మంచికే అనుకుంటాను. డీజే టిల్లు తర్వాత నా కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. చాలా అవకాశాలు వచ్చాయి. అయినప్పటికీ ఆచితూచి కథలను ఎంచుకుంటున్నా. 'బెదురులంక', 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేటికవే భిన్నమైన నేపథ్యంతో రూపొందిన సినిమాలు. శ్రీదేవి నాకు స్ఫూర్తి. ఆమె గ్లామరస్‌గానూ, నటనతోనూ ప్రేక్షకులను మెప్పించారు. కేవలం గ్లామర్‌తో రాణించాలనుకున్నా, నటనతో మాత్రమే మెప్పించాలనుకున్నా కష్టం. అందుకే నాకు నేను ఎలాంటి రూల్స్ పెట్టుకోలేదు. రెండింటినీ బ్యాలెన్స్ చేయాలనుకుంటున్నా. శ్రీదేవి గారిలా అన్నిరకాల పాత్రల్లో రాణించాలనుకుంటున్నా.

కెరీర్‌లో తొలిసారి లేడీ విలన్‌ను ఢీకొట్టబోతున్న బాలయ్య

నందమూరి బాలకృష్ణ మళ్లీ యాక్షన్‌లోకి దిగారు. కె.ఎస్. రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారని సమాచారం. ఇంకా టైటిల్ ఖరారుగాని ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వినిపిస్తున్నది. ఇందులో శ్రియారెడ్డి ప్రతినాయకురాలిగా నటిస్తున్నదట. ఈ షెడ్యూల్‌లోనే బాలయ్య, శ్రియారెడ్డిలపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారట. ప్రతినాయికగా నటించడంలో శ్రియారెడ్డి దిట్ట. అప్పటి 'పొగరు', మొన్నటి 'సలార్' చిత్రాలే అందుకు నిదర్శనాలు. 'సలార్'లో 'రాధారమా మన్నార్'గా పవర్‌ఫుల్ పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలందుకున్నది శ్రియారెడ్డి, ప్రస్తుతం చేస్తున్న బాలయ్య సినిమాలో కూడా ఆమె పాత్ర ఆ స్థాయిలోనే ఉంటుందని తెలుస్తున్నది. ఇన్నాళ్లూ పవర్‌ఫుల్ విలన్లతో ఢీకొట్టిన బాలయ్య, తొలిసారి లేడీ విలన్‌తో తలతలపడనున్నారన్న వార్త వినగానే సినిమాపై అభిమానుల్లో ఆసక్తి రెట్టింపయ్యింది. సినిమా విడుదల తేదీని అతిత్వరలోనే నిర్మాతలు ప్రకటించనున్నారట. అటు హ్యాట్రిక్ హిట్స్ తర్వాత వస్తున్న బాలకృష్ణ సినిమా, ఇటు బ్లాక్‌బాస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత వస్తున్న బాబీ సినిమా.. ఇదే కావడంతో సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి.

క్యూట్‌గా.. స్వీట్‌గా..

చైతన్యరావు, హెబ్బాపటేల్ జంటగా రూపొందుతోన్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. బాలరాజశేఖరుని ఈ చిత్రానికి దర్శకుడు. కె.కె.ఆర్, బాలరాజ్ నిర్మాతలు. సమ్మర్‌లో సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాకు చెందిన రెండు పాటలను విడుదల చేయగా, అవి శ్రోతల్ని అలరిస్తున్నాయని మేకర్స్ ఆనందం వెలిబుచ్చుతున్నారు. శనివారం హీరో అడివి శేషు చేతులమీదుగా మూడవ పాటను విడుదల చేశారు. 'క్యూట్‌గా.. స్వీట్‌గా..' అంటూ సాగే ఈ పాటను కిట్టూ విస్సాప్రగడ రాయగా, కల్యాణిమాలిక్ స్వరపరిచారు. దీపు ఆలపించారు. ఇదొక మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ అని, కల్యాణిమాలిక్ పాటలు ఈ సినిమాకు ప్రధానబలమని దర్శకుడు తెలిపారు. చిత్రయూనిట్‌కి అడివి శేషు శుభాకాంక్షలు అందించారు. ఈ చిత్రానికి కళ, ఛాయాగ్రహణం: శిష్లా.వి.ఎం.కె., నేపథ్యసంగీతం: ఆర్పీ పట్నాయక్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com